క్లుప్తంగా

19న చౌటుప్పల్‌లో రోడ్‌షో

చౌటుప్పల్ : మునుగోడు సీపీఎం అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ 19న చౌటుప్పల్ పట్టణంలో రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్‌షోకు మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు హాజరవుతారన్నారు. సమావేశంలో కృష్ణారెడ్డి, సైదులు, వెంకటేశం, సంజీవ రెడ్డి, మోహన్, మధుకృష్ణ, రాంరెడ్డి, అలివేలు, యాదయ్య తదితరులు ఉన్నారు.

నేటినుంచి నీటి సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీలో పరిధిలో 18, 19, 20 తేదీల్లో మంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైనిక్‌పురి మెయిన్ పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న కారణంగా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణ ప్రజలు మూడు రోజుల పాటు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

తీర్మానాలు లేకుండానే ముగిసిన సమావేశం


సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గుత్త ఉమాదేవి ఆధ్యక్షతన నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశంలో ఎటువంటి తీర్మానాలు చేయకుండానే ముగించారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఆధికా రులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. అనంతరం చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపై చర్చించారు. సమావేశంలో ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీనివా స్‌రెడ్డి, ఎంపీఓ నర్సింహారావు, ఇన్‌చార్జ్ ఏఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు అందేలా చూడాలి

గుండాల : ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు అందేలా చూడాలని ఎంపీడీఓ జి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని అంబాల, రామారం, మాసాన్‌పల్లి, గంగాపురం, మరిపడిగ, వంగాల గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు బాలలక్ష్మి, విజయ, సైదులు, కానిస్టేబుల్ సంజీవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు యాదయ్య, యాదగిరి, ఎం.సురేష్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ తీగల నరసింహారెడ్డి, పల్లెర్ల భాస్కర్, గుండగోని రామచంద్రుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు గౌడ్, కారుపోతుల వెంకట్, పాండు, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సమక్షంలో..

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో మండలానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ, రిటైర్డ్ ఉపాధ్యాయులు పలువురు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో రిటైర్డ్ ఎంఈఓ మన్నె అంజయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు దయాకర్‌రెడ్డి, కొప్పుల రవీందర్ రెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో ఇటికాల చిరంజీవి, నాయకులు పైళ్ల సోమిరెడ్డి, బీసు మల్లిఖార్జున్, బీసు భాష, గుండు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

రామన్నపేట : మండలంలోని నిదానపల్లి ఉప సర్పంచ్ నారపాక లక్ష్మణ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు ఎండీ ఏజాజ్, నాయకులు రామిని లక్ష్మణ్, మేరుసంఘం జిల్లా నాయకుడు లవణం పవన్, లక్ష్మణ్ శుక్రవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అదేవిధంగా జనసేన మండలనాయకుడు ఎడ్ల శ్రీధర్‌రెడ్డి వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ రాష్ట్రఉపాధ్యక్షుడు కడారి స్వామియాదవ్ నాయకులు బందెల రాములు, సాల్వేరు అశోక్, పోతరాజు సాయి, వర్కాల మొగులయ్య, బడుగు రఘు, ఎండీ ఆమేర్, సమ్మయ్య, లవనం రాము, దయ్యాల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లు కేసీఆర్‌కు అండగా నిలవాలి'

చౌటుప్పల్ : ముదిరాజ్‌లు కేసీఆర్‌కు అండగా నిలవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, సురేష్, యాట రమేష్, సతీష్, గణేష్, శ్రీనివాస్, సాగర్ తదితరులు ఉన్నారు.

గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


బీబీనగర్: ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్: గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జంపల్లి, గుర్రాలదండి గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గిరిజన తండాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారం చేపట్టిన గిరిజనుల రిజర్వేషన్ కోసం పాటుపడలేదని అన్నారు. సీఎం కేసీఆర్ గిరిజనులను పూర్తిగా విస్మరించారన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే గిరిజన తండాల్లో గృహ నిర్మాణాలు జరిగాయన్నారు. ప్రతి ఎన్నికల్లో గిరిజనులకు పలు హామీలను ఇచ్చి బీఆర్‌ఎస్ మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ప్రజలు మరువలేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బుట్టగూడెం గ్రామానికి చెందిన 100మంది కాంగ్రెస్ చేరారు. అలాగే గుర్రాలదండికి చెందిన బీఆర్‌ఎస్ ఎంపీటీసీ వాణివీరునాయక్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

వలిగొండ : కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలకేంద్రంతో పాటు వెంకటాపురం, వేములకొండ, అక్కంపెల్లి, నాతాళ్లగూడెం, మల్లెపల్లి, వర్కట్‌పల్లి, గోకారం, సంగం, కేర్చుపెల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాతాళ్లగూడెం సర్పంచ్ ఉలిపే మల్లేశం, వెంకట్ కృష్ణారెడ్డి, వెంకట పాపి రెడ్డి, నీరజ, పాట్లోళ్ల సంతోష, రవి, సుధాకర్, బాలరాజు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తనకు ఒకసారి అవకాశం కల్పించాలని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, వెంకటేష్, భిక్షపతి, శ్రీనివాస్, ఆదినారాయణ, శివకుమార్ పాల్గొన్నారు .


మహిళలకు దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

ప్రతిఒక్కరూ ప్రకృతిని కాపాడుకోవాలి


విజేతలతో ఎంఈఓ, ఉపాధ్యాయులు

భువనగిరి : ప్రతి ఒక్కరిపై ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సౌజన్యంతో తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మానవుని జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సకల జీవరాసులు సంతోషంగా జీవించాలంటే ప్రకృతిని పరిరక్షించుకోవాలన్నారు. స్వచ్ఛమైన ప్రకృతిని ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. అనంతరం పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన నల్ల శ్రావణి (జెడ్పీహెచ్‌ఎస్, బేగంపేట), ద్వితీయ స్థానం చిక్క నిహారిక (జెడ్పీహెచ్‌ఎస్, కొండమడుగు), తృతీయ స్థానం కె.అక్షిత్(జెడ్పీహెచ్‌ఎస్, పహిల్వాన్‌పురం) వారికి బహుమతులతో పాటు మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఎం.భాస్కర్, తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక జిల్లా అధ్యక్షుడు భూపతిరెడ్డి, సోషల్ ఫోరం సభ్యులు కృష్ణమూర్తి, సైదులు, ఎండీ గఫర్, గుర్రం రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీపీఎంను గెలిపించాలి

భువనగిరిరూరల్ : మండలంలోని సాగునీరు సమస్యతో పాటు, భూనిర్వాసితుల సమస్య పరిష్కారానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని భువనగిరి సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ కోరారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనను గెలిపిస్తే మండలంలోని పలు గ్రామాలకు బస్వాపురం ప్రాజెక్టు నుంచి కాలువ ద్వారా వడపర్తి కత్వాలోకి నీరు తెచ్చి భువనగిరి పెద్ద చెరువు నింపి భువనగిరి మండలంలోని పలు గ్రామాల రైతాంగానికి సాగునీరు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, వీర్లపల్లి ముత్యాలు, గంటేపాక శివ, కొండా అశోక్, సర్పంచ్ సిలివేరు పుష్పఎల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో జరిగిన అభివృద్ధి శూన్యం

- ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

ఆలేరురూరల్ : తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఆలేరులో జరిగిన అభివృద్ధి శూన్యమని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక రాఘవాపురం, శ్రీనివాస్‌పురం, పటేల్ గుడెం, శివలాల్‌తండా, గుండ్లగుడెం, కందిగడ్డతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సామాన్య ప్రజలకు అందించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయలేకపోయారన్నారు. కొలనుపాక బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ ప్రజల ఇబ్బందులు తీరుతాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న చిలకమారి గణేష్

భువనగిరిటౌన్ : ఈ నెల 20న భువనగిరిలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు చిలకమారి గణేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండల ఇన్‌చార్జ్ చింతల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సురుపంగ సుగుణ మాదిగ, నాయకులు పల్లెపాటి నరసింహమాదిగ, కోట సుధాకర్ మాదిగ, కొండమడుగు రాములు, మాదిగ పల్లెర్ల స్వామి, మాదిగ కాశపాక, ఎల్లయ్య మాదిగ, కొండపూర్ శ్రీనివాస్, మాదిగ ముడుగుల రామచందర్, చిలువేరు అశోక్ మాదిగ, సురూపంగా ప్రభాకర్ మాదిగ, కొండాపురం నరసింహ మాదిగ, కొండాపురం వీరస్వామి మాదిగ, భూపతి కుమార్ మాదిగ, కొండమడుగు అండాలు మాదిగ, సిల్వేరు జంగమ్మ మాదిగ, పశునాది మనమ్మ మాదిగ, బింగి రాధమ్మ మాదిగ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు తెచ్చుకోవద్దు

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత


యాదగిరిగుట్ట : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్: కాంగ్రెస్‌కు ఓటేసి కష్టాలు తెచ్చుకోవద్దని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వర్టూర్, చందేపల్లి, తేర్యాల, చామాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. పలుగ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీకర్‌రెడ్డి, బొట్ల యాదయ్య, పల్లా వెంకట్‌రెడ్డి, ఇందిర, సుదగాని సత్తమ్మ, దూదిపాల మున్నీ, రామదాసుగౌడ్, అరవింద్‌రెడ్డి, దూదిపాల రవీందర్‌రెడ్డి, ఎగ్గిడి కృష్ణ, ఏకు అంజిరెడ్డి, చంద్రారెడ్డి, బాలగాని రాజుగౌడ్, సిద్దులు, స్కైలాబ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి

ఆలేరురూరల్ : గౌడ కులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చెట్టు పన్నును రద్దు చేశారని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, గుట్ట మున్సిపల్ చైర్మన్ సధామహేందర్, శంకర్‌గౌడ్, మల్లేషం, మొరిగాడి మాధవివెంకటేష్, కిష్టయ్య, గడ్డమీది రవీందర్‌గౌడ్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మహేందర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

యువతంతా బీఆర్‌ఎస్ వైపే

యాదగిరిగుట్ట: తెలంగాణానుఅన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ పాలనను చూసి యువతంతా బీఆర్‌ఎస్ వైపు వస్తున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలో వివిధ మండలాలకు చెందిన పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో తుర్కపల్లి మండలం ముల్కలపల్లి కాంగ్రెస్ ఎంపీటీసీ బానోతు ప్రతిభ రాజేష్, మోతీరాం తండా సర్పంచ్ బానోతు బిచ్చు నాయక్, వార్డు సభ్యులు ఆకుల సతీష్, వెంకటేష్, బండారి శ్రీను, భూక్య రమేష్, యాదగిరిగుట్ట మండలం రాళ్లజనగాం వార్డు సభ్యుడు పాండురాజు కమలాకర్, సీపీఐ నుంచి తుమ్మల ఎల్లేష్, తెల్లరి వెంకటయ్య, బొమ్మలరామారం మండలం కేకే తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు తేజావత్ ఆల్య, వర్త, హచ్చు, మూడు మిట్యా, లూవుడ్య రవి, ఆలేరు మండలం పటేల్‌గూడెంకు చెందిన పిలిట్ల యాదగిరి, యాదమ్మ, గడ్డం అమరేందర్, కుమార్, ముకుందలంతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు, సర్పంచ్ శ్రీశైలం ఉన్నారు.


మోటకొండూర్ : మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని గంధమల్ల గ్రామంలో ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత గెలుపు కోసం ఆమె కూతుళ్లు గొంగిడి అంజినిరెడ్డి, హర్షితరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాగర్ల వాణిపరమేశ్, మాజీ ఎంపీపీ ఉప్పలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు

- బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి


భువనగిరి : పార్టీలో చేరిన వారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి, పక్కన చింతల వెంకటేశ్వర్ రెడ్డి

బీబీనగర్: బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకిర్యాల, పడమటిసోమారం, మక్తా అనంతారం, పల్లెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లల్లో చేసిన అభివృద్ధి సాధించిన ప్రగతిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానని ఒక ప్రజా సేవకుడిగా అను నిత్యం ప్రజల్లో ఉంటున్న తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి,శ్రీని వాస్, ప్రభాకర్, నరేందర్ రెడ్డి, కవిత, శ్యామల పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను ఆదరించాలని భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇంద్రియాల, మెర్రికుంట తండా, రాంలింగంపల్లి, పోచంపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ధరావత్ వెంకటేశ్‌నాయక్ ఆధ్వర్యంలో పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, రావుల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బుడిగ జంగాల అభ్యున్నతికి కృషి

భువనగిరి : బుడిగ జంగాల అభ్యున్నతికి బీఆర్ ఎస్ కృషి చేస్తోందని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన బేడ బుడగ జంగాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, గోమారి సుధాకర్‌రెడ్డి, భగత్ పాల్గొన్నారు.

వలిగొండ : పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పైళ్ల వనిత శుక్రవారం మండలంలోని ఎం తుర్కపెల్లి, పహిల్వాన్ పురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. దళిత కాలనీలో ప్రచారం చేయవొద్దని పలువురు దళితులు అడ్డుకున్నారు. ప్రచారంలో తుమ్మల వెంకట్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, గుండు శేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి,ఎలిమినేటి జంగారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండలో శుక్రవారం పైళ్ల శేఖర్ రెడ్డి కుమార్తె పైళ్ల మన్విత రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పక్కీరు లావణ్యదేవేందర్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బాల్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలో పైళ్లకు మద్దతు తెలుపుతూ బేడబుడిగ జంగాల సంఘం అధ్యక్షుడు రెవెల్లి యాదయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో రంగయ్య, సత్తయ్య, అశోక్ పాల్గొన్నారు.


బీబీనగర్ : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డికి హారతి ఇస్తున్న మహిళ

భువనగిరి : పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, ఏవీ కిరణ్‌కుమార్, కౌన్సిలర్ స్వామి పాల్గొన్నారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్ షోను విజయవంతం చేయాలి


హెలిపాడ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : వలిగొండలో శనివారం నిర్వహించనున్న ఈటల రాజేందర్ రోడ్ షోను విజయవంతం చేయాలని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సూర్యవంశీ స్పిన్నింగ్ మిల్ వద్ద హెలిపాడ్ ల్యాండింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 18 నెలల్లో భువనగిరిలో ఐటీ పరిశ్రమను ఏర్పాటు చేసి 30 వేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. మూసీ ప్రక్షాళన చేయడంతో పాటు భువనగిరిలో సొంత నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానన్నారు. వలిగొండ మండలాన్ని హెచ్‌ఎండీఏ పరిధిలోకి తీసుకోస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనన్నారు. కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, భానుప్రకాష్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



యాదగిరిగుట్ట : ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

రామన్నపేట : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఏసీపీ వై.మొగులయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుభాష్ రోడ్డు, సంజీవయ్యనగర్, కుర్మవాడ, మైనార్టీ కాలనీ, క్రిస్టియన్, ఎంప్లాయిస్ కాలనీల్లో ప్రత్యేక పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పాత నేరస్తులను ఇప్పటి వరకు 80మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ప్రతిపౌరుడు స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించబోమన్నారు. కార్యక్రమంలో సీఐ చింతా మోతీరాం, ఎస్‌ఐ ఎం.లక్ష్మయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన రహదారిపై ఏసీపీ శివరాంరెడ్డి, పట్టణ సీఐ రమేష్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శివరాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు చంద్రశేఖర్, రమేష్, ఉదయ్ కిరణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

తుర్కపల్లి: మండలంలోని సమస్యాత్మకమైన వీరారెడ్డిపల్లి, వాసాలమర్రి పోలింగ్ కేంద్రాలను నోడల్ అధికారి, ఏసీపీ శివరాంరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వసతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట ఎస్‌ఐ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం


హోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

వలిగొండ : మండలంలోని ప్రొద్దటూరులో గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రుద్రాభిషేకం, రుద్రహోమం, నమక చమక, మృత్యుంజయ హోమాలు వేదపండితుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి, ధర్మకర్తలు పగడాల అశోక్, బొల్లంపల్లి ఇంద్రసేన్ రెడ్డి, డా.పవన్, జి.వెంకటరత్నం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా నాగుల చవితిని వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు దేవాలయాల్లోని నాగదేవతల విగ్రహాలకు అభిషేకాలు చేశారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో నాగుల చవితి వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.


చౌటుప్పల్ : పూజలు చేస్తున్న మహిళలు

ఆర్థికసాయం అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని డి.రేపాక గ్రామంలో చిప్పలపల్లి నర్సయ్య భార్య చిప్పలపల్లి సునీత ఇటీవల మృతి చెందింది. శుక్రవారం వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి సమకూర్చిన రూ.10 వేలను కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పరుశురాములు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు యాదగిరి, శ్రీకాంత్, ముక్కాములసైదులు, మహేష్, మధుసూదన్ , యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూరు : అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన బోడ యాకయ్య భార్య రమకు మోత్కూరు జెడ్పీహెచ్‌ఎస్ 2004–05 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు శుక్రవారం రూ.25 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్.కె.వహీద్, వెంకన్న, చిన్న, బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ : నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఈనెల 16న జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పట్టణ కేంద్రంలోని శ్రీగాయిత్రి పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించారు. పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన 9వ తరగతి విద్యార్థి అఖిల్‌చంద్ బంగారు పతకం, 8వ తరగతి విద్యార్థిని వి.అక్షర కాంస్య పతకాన్ని సాధించారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి అభినందించారు.

రాజమాత ఫౌండేషన్‌కు అవార్డు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన శ్రీ రాజమాత ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు నెహ్రూ అవార్డు లభించింది. సంస్థ వారు చేస్తున్న సమాజసేవను గుర్తించి బెంగుళూరుకు చెందిన గోల్డెన్ క్లబ్ వారు జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పురస్కారం 2023అవార్డును అందజేశారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.